'సముదాయం' నుంచి 'మండలం' వరకు

ఆర్ఆర్‌బీ - గ్రూప్స్ ప్రత్యేకం
జాగ్రఫీ



భారతదేశ భూ విజ్ఞాన చరిత్ర

- చారిత్రకపరంగా భూమిని గురించి అభ్యసించడాన్ని చారిత్రక భూ విజ్ఞాన శాస్త్రం అంటారు
- ఇది భూ పటలం వివిధ కాలాల్లో జరిగిన మార్పులు, అభివృద్ధి గురించి వివరిస్తుంది
- భూ విజ్ఞాన చరిత్రను మహా యుగాలుగా లేదా శకాలుగా, యుగాలుగా విభజిస్తారు
- భారతదేశ భూ విజ్ఞాన నిర్మాణం గురించి తెలుసుకోవాలంటే భూమి ఉద్భవించినప్పటి నుంచి జరిగిన సంఘటనల క్రమాన్ని నిర్ణయించి వాటిని గురించి వివరంగా తెలుసుకోవాలి, చారిత్రక భూవిజ్ఞానశాస్త్రం దీన్ని వివరిస్తుంది.
- చారిత్రక భూ విజ్ఞాన శాస్త్రాన్ని మహాయుగాలుగా, యుగాలుగా విభజించారు. భౌమ కాల మానంలో కాలానికి సంబంధించి మొదటిది మహాయుగాలు, రెండోది యుగాలు
- ఒక మహాయుగంలో ఏర్పడిన శిలలను సముదాయాలుగా, ఒకే యుగంలో ఏర్పడిన శిలలను వ్యవస్థలుగా, ఒకే ఉపయుగంలో ఏర్పడిన శిలలను శ్రేణులుగా, ఒకే కాలంలో ఏర్పడిన శిలలను స్టేజి లేదా మండలంగా పేర్కొంటారు.

భౌమకాలాన్ని దానికి తుల్యమైన భౌమ విన్యాసాలను కింది ప్రమాణాలుగా విభజిస్తారు :

- కాలం – మహాయుగం
  విన్యాసాలు – సముదాయం
- కాలం – యుగం
  విన్యాసాలు – వ్యవస్థ
- కాలం – ఉపయుగం
  విన్యాసాలు – శ్రేణి
- కాలం – కాలం
  విన్యాసాలు – స్టేజి
- ప్రపంచ భూవిజ్ఞాన మహాయుగాలు నాలుగు అవి

1. **ప్రీ కేంబ్రియన్ మహాయుగం** – 570 మిలియన్ సంవత్సరాల కంటే ఎక్కువ
2. **పురాజీవ మహాయుగం** – 245– 570 మి. సం.లు
3. **మీసోజోయిక్ మహాయుగం** – 66 – 245 మి. సం.లు
4. **సీనోజోయిక్ మహాయుగం** – 66 మి. సం. నుంచి ఇప్పటి వరకు

శిలాజాలు

- ప్రీ కేంబ్రియన్ యుగానికి చెందిన శిలాస్తరాల్లో శిలాజాలు లభ్యం కావు. పురాజీవ మహాయుగానికి చెందిన స్తరాల్లో ముందు ఏర్పడిన జీవరాశి శిలాజాలు లభ్యమవుతాయి
- మీసోజోయిక్ మధ్యలో ఏర్పడిన జీవరాశి శిలాజాలు, సెనోజోయిక్ ఇటీవల కాలంలో చనిపోయి ఏర్పడిన శిలాజాలు శిలా పొరల్లో లభ్యమవుతున్నాయి
- ఈ శిలాజాలు ఆ ప్రాంత అప్పటి శీతోష్ణస్థితులను, ఆ కాలం నాటి జీవరాశులను గురించి తెలుసుకోవడానికి ఉపయోగపడుతాయి
- పురాశీతోష్ణస్థితి అధ్యయనంలో శిలాజాలు ప్రముఖపాత్ర వహిస్తాయి

ఇండియాలో ప్రధానమైన భూవిజ్ఞాన నిర్మితులు

- ఆర్కియన్, ధార్వార్, కడప, వింధ్యన్, గోండ్వానా, దక్కన్ ట్రాప్స్, టెర్షరీ, క్వాటర్నరి నిర్మాణాలై ఉన్నాయి.

ఆర్కియన్ వ్యవస్థ

- భూమిలో మొదటగా ఏర్పడిన శిలలను కలిగి ఉన్నాయి. ఈ శిలలు ద్వీపకల్ప ప్రాంతాల్లో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, రాజస్థాన్ ఏర్పడి ఉన్నాయి.
- ఆర్కియన్ వ్యవస్థ శిలలు హిమాలయాల్లో కూడా కనిపిస్తాయి. ఈ శిలలు నైస్‌లు, గ్రానైట్స్‌గా ఉన్నాయి. ఇది ప్రీ కేంబ్రియన్ పీరియడ్‌కు చెందినవి.

ధార్వార్ వ్యవస్థ

- ఈ వ్యవస్థలోని శిలలు తొలి అవక్షేప శిలలుగా ఏర్పడి ఇప్పుడు రూపాంతర ప్రాప్తి శిలలుగా లభ్యమవుతున్నాయి. ఈ శిలల్లో శిలాజాలు లేవు.
- ఈ శిలలు రాజస్థాన్, మేఘాలయ, జార్ఖండ్, మధ్యప్రదేశ్, కర్ణాటక ప్రాంతాల్లో లభ్యమవుతున్నాయి.
- మధ్య, ఉత్తర హిమాలయాల్లో ఈ శిలలు లభ్యమవుతున్నాయి. సిస్ట్‌లు, పలక, క్వార్ట్జ్, కంగ్లామరైట్ వంటి శిలలు ఈ వ్యవస్థలో కలిగి ఉన్నాయి.
- ఈ వ్యవస్థ శిలల్లో బంగారం, మాంగనీస్, ఇనుప ఖనిజం, క్రోమియం, కాపర్, యురేనియం, థోరియం, మైకా, గ్రానైట్, పాలరాయి వంటి గృహ నిర్మాణ శిలలను కలిగి ఉంది.

కడప వ్యవస్థ

- ఈ వ్యవస్థ శిలలు మధ్యప్రదశ్, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్‌లో విస్తరించి ఉన్నాయి.
- ఈ శిలల్లో ఇనుప ఖనిజం, మాంగనీస్ ఖనిజాలు లభ్యమవుతున్నాయి. పలక, పాలరాయి వంటి శిలలు లభ్యమవుతున్నాయి. ఇవి పురాణ యుగానికి చెందినవి.

వింధ్యన్ వ్యవస్థ

- ఈ వ్యవస్థ శిలలు, కడప శిలలపై ఏర్పడి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి.
- ఈ వ్యవస్థ సున్నపురాయి, ఇసుకరాళ్లు, షేల్, పలక శిలలను కలిగి గృహ నిర్మాణాల్లో ఉపయోగిస్తున్నారు. దక్కన్ లావా కింద వింధ్యన్ శిలలు కప్పబడి ఉన్నాయి.
- గొప్ప సరిహద్దు భ్రంశం వింధ్యన్ వ్యవస్థ, ఆరావళిల మధ్య 800 కి.మీ. విస్తరించి ఉంది.

గోండ్వానా శిలలు

- ద్వీపకల్ప ప్రాంతం ఎగువ కార్బోనిఫెరస్ యుగంలో భూ పటలంలో చలనాలు సంభవించి హరివాణాల వంటి గొయ్యిలను ఏర్పరిచింది
- వీటిలోని వృక్ష, జంతువులు అవక్షేపాలతో కప్పబడి బొగ్గు నిక్షేపాలుగా మార్పు చెందాయి. ఈ శిలలనే గోండ్వానా శిలలు అంటారు.
- ఈ శిలలు ప్రధానంగా దామోదర, మహానది, గోదావరి నదిలోయ ప్రాంతాల్లో విస్తరించి ఉన్నాయి. ఇవి మెసొజోయిక్ కాలానికి సంబంధించినవి.

పేలియోజోయిక్ వ్యవస్థ

- భూమిపై మిసోజోయిక్ మహాయుగ అంతానికి తీవ్రమైన అగ్నిమయ చర్య జరిగి మహారాష్ట్రలో వరదలా లావా ప్రవహించి మిగతా దక్కన్ ప్రాంతంలో దక్కన్ ట్రాప్‌లను ఏర్పరిచింది.
- అగ్ని శిలలో లావా పొరల మధ్య ఐరన్‌తో కూడిన శిలాజ అవక్షేప పొరలు కనిపిస్తున్నాయి. ఈ అగ్నిమయ చర్య రెండు ప్రధాన సంఘటనలకు దారి తీసింది.
- గోండ్వానా భూభాగంలో చీలికలకు
- టెథ్తిస్ మహాసముద్రం నుంచి హిమాలయాలు పైకి రావడానికి దారి తీసింది.

టెర్షరీ

- టెరరీ శిలలు ప్రధానంగా హిమాలయాల్లో కనిపిస్తాయి. ద్వీపకల్ప భారతదేశంలో గుజరాత్, కేరళ, తమిళనాడు తీర ప్రాంతాల్లో కనిపిస్తాయి.
- టెర్షరీ శిలల్లో బ్రౌన్‌కోల్ రాతి ఉప్పు, సున్నపురాయి, జిప్సం లభ్యమవుతున్నాయి.
- బాహ్య హిమాలయాల్లో పెద్ద ఎత్తున ఏనుగులు, ఖడ్గ మృగాలు, గుర్రం, జింకల వంటి జంతువులు ఆంత్రోపాయిడ్, ఆంటీలోప్ వంటి శిలాజాలు లభ్యమవుతున్నాయి.

క్వార్టర్నరి

- దీనిలో ఏర్పడిన ముఖ్యమైన నిక్షేపాలు కశ్మీర్ లోని మంచుకాలం నిక్షేపాలు, ఉత్తరభారతదేశంలో అల్యూవియల్ మైదానాలు, రాజస్థాన్ ఎడారి ఏర్పాటు, గుజరాత్‌లోని రాణ్ ఆఫ్ కచ్, ద్వీపకల్ప ప్రాంతంలో లాటరైట్, రెగూర్ నేలలు లేదా నల్లరేగడి నేలలు ఏర్పడ్డాయి.

జీబీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో...

దేశంలోని ప్రధాన భూవిజ్ఞాన నిర్మితులు

ఇండియన్ యుగం : –
మహాయుగాలు : సెనోజోయిక్ క్వార్టర్నరి
యుగాలు : ప్రస్తుత ప్లిస్టోసిన్
యుగం కాలం మిలియన్ సంవత్సరాలు : 2 (తక్కువ)
మొదలైన కాలం మిలియన్ సంవత్సరాలు : రెండు లేదా మూడు
ప్రధాన నిర్మితులు ద్వీపకల్ప ప్రాంతం : కొత్త అల్యూమినియం, ఎడారులు, లాటరైట్స్
ప్రధాన నిర్మితులు ద్వీపకల్ప ప్రాంతం కాకుండా : గంగామైదాన ప్రాంత నిర్మితి

ఇండియన్ యుగం : టెర్షరీ
మహాయుగాలు : ప్లీయోసిన్, మైయోసిస్, ఓలిగోసిన్
యుగాలు : 64
యుగం కాలం మిలియన్ సంవత్సరాలు : –
మొదలైన కాలం మిలియన్ సంవత్సరాలు : –
ప్రధాన నిర్మితులు ద్వీపకల్ప ప్రాంతం :



టెర్షరీ తీరప్రాంత నిక్షేపాలు
ప్రధాన నిర్మితులు ద్వీపకల్ప ప్రాంతం కాకుండా : హిమాలయాల నిర్మితి

ఇండియన్ యుగం : ఆర్యన్
మహాయుగాలు : మీసోజోయిక్
యుగాలు : క్రిటేషియస్
యుగం కాలం మిలియన్ సంవత్సరాలు : 179
మొదలైన కాలం మిలియన్ సంవత్సరాలు : 66
ప్రధాన నిర్మితులు ద్వీపకల్ప ప్రాంతం : దక్కన్ సముద్ర నిక్షేపాలు
ప్రధాన నిర్మితులు ద్వీపకల్ప ప్రాంతం కాకుండా : అగ్నిమయ నిర్మితులు, సముద్ర అవక్షేపాలు

ఇండియన్ యుగం : ద్రవిడియన్
మహాయుగాలు : పేలియోజోయిక్
యుగాలు : –
యుగం కాలం మిలియన్ సంవత్సరాలు : –
మొదలైన కాలం మిలియన్ సంవత్సరాలు : 245
ప్రధాన నిర్మితులు ద్వీపకల్ప ప్రాంతం : –
ప్రధాన నిర్మితులు ద్వీపకల్ప ప్రాంతం కాకుండా : –
ఇండియన్ యుగం : ద్రవిడియన్
మహాయుగాలు : –
యుగాలు : పర్మియన్, కార్బోనిఫెర్రస్, డివోనియన్, సైలూరియన్, అర్డోవిషియన్
యుగం కాలం మిలియన్ సంవత్సరాలు : 325
మొదలైన కాలం మిలియన్ సంవత్సరాలు : –
ప్రధాన నిర్మితులు ద్వీపకల్ప ప్రాంతం : దిగువ గోండ్వానా బొగ్గు నిక్షేపాలు
ప్రధాన నిర్మితులు ద్వీపకల్ప ప్రాంతం కాకుండా : కశ్మీర్, స్పితీలోని నిక్షేపాలు

ఇండియన్ యుగం : పురాణ
మహాయుగాలు : ప్రికేంబ్రియన్
యుగాలు : –
యుగం కాలం మిలియన్ సంవత్సరాలు : –
మొదలైన కాలం మిలియన్ సంవత్సరాలు : 570
ప్రధాన నిర్మితులు ద్వీపకల్ప ప్రాంతం : –
ప్రధాన నిర్మితులు ద్వీపకల్ప ప్రాంతం కాకుండా : –
ఇండియన్ యుగం : ఆర్కియన్
మహాయుగాలు : తొలి కేంబ్రియన్
యుగాలు : –
యుగం కాలం మిలియన్ సంవత్సరాలు : –
మొదలైన కాలం మిలియన్ సంవత్సరాలు : –
ప్రధాన నిర్మితులు ద్వీపకల్ప ప్రాంతం : వింధ్యన్, కడప ధార్వార్, ఆరావళి, ఆర్కియన్ వ్యవస్థలు
ప్రధాన నిర్మితులు ద్వీపకల్ప ప్రాంతం కాకుండా : ఆర్కియన్ నైస్‌లు (రూపాంతర ప్రాప్తి శిలలు)

విద్య, ఉద్యోగ సమాచారం

రైట్స్ లిమిటెడ్‌లో...

రైట్స్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 26
- **పోస్టులు:** ఇన్‌స్పెక్టర్, రెసిడెంట్ ఇంజినీర్, స్ట్రక్చరల్ ఇంజినీర్
- **విభాగాలు:** సివిల్, మెకానికల్
- దరఖాస్తు, చివరితేదీ, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** www.rites.com

సీపీఆర్ఐలో..

బెంగళూరులోని సెంట్రల్ పవర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీపీఆర్ఐ)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 2
- **పోస్టులు:** రీసెర్చ్ అసోసియేట్
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 30
- **వెబ్‌సైట్:** https://cpri.res.in

ఎన్ఎస్‌పీసీఎల్‌లో...

ఎన్‌టీపీసీ సెయిల్ పవర్ కంపెనీ లిమిటెడ్ (ఎన్ఎస్‌పీసీఎల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులు:** అసిస్టెంట్ ఆఫీసర్
- **విభాగాలు:** ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్, సేఫ్టీ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 5
- **వెబ్‌సైట్:** https://nspcl.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- గ్రూప్–1: జనరల్ ఎస్సే, ఆర్.ఆర్.బి : పాలిటీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

దేశంలో 'ప్రైమ్ లెండింగ్ రేట్' అర్థాన్ని వివరించేది?

ఆర్ఆర్‌బీ - గ్రూప్స్ ప్రత్యేకం
జనరల్ స్టడీస్

1. **భారత రాజ్యాంగం ప్రకారం స్వయం పాలక రాజ్యాంగ సంస్థ, దేశంలో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించే సంస్థ పేరు ఏమిటి?**
   1. ఫైనాన్స్ కమిషన్
   2. భారత ఎన్నికల కమిషన్
   3. జాతీయ అభివృద్ధి మండలి
   4. నీతి ఆయోగ్
2. **లోక్‌సభ మొదటి మహిళా స్పీకర్ ఎవరు?**
   1. సుమిత్రా మహాజన్
   2. సుష్మా స్వరాజ్
   3. నజ్మా హెప్తుల్లా
   4. మీరా కుమార్
3. **మామిడిలో ఏ రకాన్ని ''దక్షిణ భారత అల్ఫాన్సో అని అంటారు?**
   1. మల్గోబా 2. రస్పురి
   3. తోతాపురి 4. నీలం
4. **ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారి రాష్ట్రపతి పాలన ఎప్పుడు విధించారు?**
   1. 1992 2. 1973
   3. 2018 4. 1984
5. **తాంతియాతోపే ఏ రాష్ట్రంలో జన్మించారు?**
   1. గుజరాత్ 2. మధ్యప్రదేశ్
   3. రాజస్థాన్ 4. మహారాష్ట్ర
6. **ఇస్రో XpoSat మిషన్ దేన్ని అధ్యయనం చేస్తుంది?**
   1. సోలార్ కరోనా (సౌర కాంతి వలయం)
   2. కాస్మిక్ రేడియేషన్
   3. శుక్ర గ్రహ ఉపరితలం
   4. బాహ్య సౌర వ్యవస్థ
7. **1973లో మొదటిసారి టైగర్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన దేశంలోని జాతీయ ఉద్యానవనం పేరు?**
   1. బాంధవ్‌ఘర్ జాతీయ ఉద్యానవనం
   2. గిర్ అడవి
   3. సుందర్బన్ టైగర్ రిజర్వ్
   4. జిమ్ కార్బెట్ జాతీయ ఉద్యానవనం
8. **కింది వాటిలో ఒడిశాలోని కలహండి జిల్లాకు చెందిన జానపద నృత్యం ఏది?**
   1. చప్పేలి 2. కల్బెలియ3. ఘుమురా నాచా 4. బాగురుంబ
9. **భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రభుత్వ సేవ (సివిల్ సర్వీసెస్)లకు రక్షణ కల్పిస్తుంది?**
   1. ఆర్టికల్ 336 2. ఆర్టికల్ 311
   3. ఆర్టికల్ 112 4. ఆర్టికల్ 420
10. **తెలంగాణలో ''మిషన్ భగీరథ'' లక్ష్యం ఏమిటి?**
    1. ఉపరితల నీటి వనరుల నుంచి సురక్షితమైన, సుస్థిర తాగునీటి సరఫరాను నిర్ధారించడానికి
    2. బహిరంగ మలవిసర్జన పద్ధతిని నిర్మూలించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య సౌకర్యాలను నిర్ధారించడం
    3. జాతీయ వనరుల మూలాన్ని సృష్టించే లక్ష్యంతో భారతీయ మాన్యుస్క్రిప్ట్ (రాత ప్రతులు)లను సర్వే చేయడానికి, గుర్తించడానికి, పరిరక్షించడానికి
    4. రాష్ట్రంలోని యువతలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత సంస్కృతిని ప్రోత్సహించడం
11. **2019లో భారతదేశ అత్యున్నత పౌర బహుమానం భారతరత్న ముగ్గురు భారతీయులకు ఇచ్చారు. కింది ఎంపికల నుంచి ఈ అవార్డును అందుకోనివారిని గుర్తించండి?**
    1. ప్రణబ్ ముఖర్జీ
    2. నానాజీ దేశ్‌ముఖ్
    3. డా. భూపేన్ హజారికా
    4. బల్వంత్ మోరేశ్వర్ పురందరి
12. **1932, సెప్టెంబర్ 24న పుణెలోని ఎరవాడ సెంట్రల్ జైలులో మహాత్మాగాంధీ నిరాహార దీక్షను ఉపసంహరించేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, గాంధీ ఒక ఒప్పందం మీద సంతకం చేశారు. ఈ ఒప్పందం ఎలా ప్రసిద్ధి గాంచినది?**
    1. సంజౌత పాత్రా
    2. పూనా ఒడంబడిక
    3. ఐక్యత ఒప్పందం
    4. పుణె ఒప్పందం
13. **భారతదేశం రెండు మిలియన్ల మంది దేవుళ్లను కలిగి ఉంది. వాళ్లందరూ పూజింపబడతారు. మతానికి సంబంధించి మిగతా దేశాలన్నీ పేదవారు, భారతదేశం మాత్రమే లక్షధికారి అని చెప్పిన వ్యక్తి ఎవరు?**
    1. విలియం బ్లేక్ 2. బరాక్ ఒబామా
    3. మార్క్ ట్వేయిన్ 4. హిల్లరీ క్లింటన్
14. **వివేకానంద రాక్ మెమోరియల్ ఏ సంవత్సరంలో నిర్మించారు?**
    1. 1977 2. 1975
    3.1965 4. 1970
15. **కింది వాటిలో ఏది తీగలతో కూడిన సంగీత వాయిద్యం కాదు?**
    1. వయోలిన్ 2. తాన్పుర
    3. సితార్ 4. మృదంగం
16. **అభినయ ధ్వనుల కలయికతో, కొన్నిసార్లు, విన్యాసాలు, దృఢత్వంతో ఇమిడి ఉండే మణిపూర్ నాట్యరూపకం పేరు?**
    1. పంగ్ చోలోమ్ నృత్యం
    2. కా షాల్ సుక్ మైన్సీమ్
    3. బార్డో చమ్ 4. చౌ నృత్యం
17. **వారు వాయించే వాయిద్యంలో ప్రావీణ్యులైన కింది ఏ సంగీతకారుడు తప్పుగా పోల్చబడ్డాడు?**
    1. అల్లావుద్దీన్ ఖాన్– సరోద్
    2. జాకీర్ హుస్సేన్– తబల
    3. సుల్తాన్ ఖాన్– సారంగి
    4. విలాయత్ ఖాన్– షెహనాయ్
18. **భారతదేశంలో హైకోర్టు న్యాయమూర్తి పదవీ విరమణ వయస్సు ఎంత?**
    1. 67 సంవత్సరాలు
    2. 62 సంవత్సరాలు
    3. 60 సంవత్సరాలు
    4. 65 సంవత్సరాలు
19. **జాతీయ ఆహార భద్రతా చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?**
    1. 2010 2. 2016
    3. 2013 4. 2005
20. **అరుదైన, అంతరించిపోతున్న జంతువులు, మొక్కలు, శిలీంధ్రాలతో పాటు భారత దేశం లేదా రాష్ట్రాల భూభాగంలో ఉన్న కొన్ని స్థానిక ఉప జాతులను కూడా జాబితా చేసే రాష్ట్ర డాక్యుమెంట్ (అధికార పత్రం) పేరు తెలపండి?**
    1. కన్సైస్ ఎకాలజీ వైట్ బుక్
    2. లిటిల్ గ్రీన్ డేటా బుక్
    3. ఎకో నేచురల్ డైరీ
    4. రెడ్ డేటా బుక్
21. **భారతదేశంలో కింది వాటిలో ప్రైమ్ లెండింగ్ రేట్ అర్థాన్ని ఏది వివరిస్తుంది?**
    1. దేశంలోని అన్ని ఇతర వాణిజ్య బ్యాంకుల నుంచి రిజర్వ్ బ్యాంకు అప్పుగా తీసుకునే రేటు
    2. ఇది అత్యంత నమ్మదగిన కస్టమర్లకు బ్యాంకులు అప్పు ఇచ్చే రేటు
    3. ఇది తన కస్టమర్లకు బ్యాంకులు అప్పుగా ఇవ్వడానికి అనుమతించని రిజర్వ్ బ్యాంక్ ద్వారా ఏర్పాటు చేసిన కనీస రేటు
    4. ఇది నిధులు తక్కువగా ఉన్న సందర్భంలో దేశంలోని అన్ని వాణిజ్య బ్యాంకులకు డబ్బుని రిజర్వ్ బ్యాంకు అప్పుగా ఇచ్చే రేటు
22. **1991లో భారతదేశంలో ఆర్థిక సరళీకరణ తన మనుగడ ప్రారంభించినప్పుడు అప్పటి ఆర్థిక మంత్రి ఎవరు?**
    1. వీపీ సింగ్ 2. పీవీ నరసింహారావు
    3. మన్మోహన్ సింగ్
    4. ప్రణబ్ ముఖర్జీ
23. **భారత రాష్ట్రపతికి లేని, అమెరికన్ ప్రెసిడెంట్ కలిగి ఉండి అమలు పరిచే వీటో అధికారం?**
    1. పాకెట్ వీటో: బిల్లును ఆమోదించడానికి, తిరస్కరించడానికి లేదా తిరిగి ఇవ్వడానికి అధికారం లేనప్పటికీ నిరవధిక కాలానికి పెండిగ్‌లో ఉంచే అధికారం
    2. సస్పెన్సివ్ వీటో: పార్లమెంటు పునఃపరిశీలన కోసం బిల్లును తిరిగి ఇచ్చే అధికారం
    3. క్వాలిఫైడ్ వీటో: ఇక్కడ శాసనసభ అత్యధిక మెజారిటీతో అధ్యక్షుడిని తిరస్కరించగలదు
    4. అబ్బ్యూటివ్ వీటో: పార్లమెంటు ఆమోదించిన ఏ బిల్లునైనా ఆయన ఆమోదంతో నిలువరించే అధికారం
24. **భారతదేశంలో రాష్ట్ర గవర్నర్ గురించి కింది వాస్తవాలతో సరికానిది ఏది?**
    1. గవర్నర్ 5 సంవత్సరాల పదవీ కాలాన్ని కలిగి ఉంటారు
    2. గవర్నర్ భారత రాష్ట్రపతి ద్వారా నియమింపబడతారు, ప్రత్యక్షంగా లేదా పరోక్ష ఓటింగ్ ద్వారా కాదు
    3. గవర్నర్ అవడానికి అర్హత ప్రమాణంగా అతనికి/ఆమెకి కనీసం 25 సంవత్సరాల వయస్సు ఉండాలి, లోక్‌సభ గాని లేదా రాజ్యసభలో గానీ సభ్యుడు అయి ఉండాలి
    4. గవర్నర్ నామమాత్ర కార్యనిర్వాహకులు కాగా ముఖ్యమంత్రి వాస్తవ కర్త నిర్వాహకులు
25. **భారతదేశ విభజన తర్వాత 1947, ఆగస్టు 17న భారత్, పాకిస్థాన్ మధ్య సరిహద్దుగా ప్రకటించబడింది?**
    1. మెక్‌మోహన్ రేఖ
    2. డ్యురాండ్ రేఖ
    3. రాడ్‌క్లిఫ్ రేఖ 4. నియంత్రణ రేఖ
26. **గొప్ప సైనిక విజయాల కారణంగా ''భారత నెపోలియన్'' అని ఎవరు పిలువబడ్డారు?**
    1. స్కందగుప్తుడు
    2. సముద్ర గుప్తుడు
    3. రెండో చంద్రగుప్తుడు
    4. మొదటి కుమార గుప్తుడు
27. **రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో గల ప్రసిద్ధ మందిరాన్ని ఒక సూఫీ సాధువుకు అంకితమిచ్చారు. అతని పేరు ఏమిటి?**
    1. సయ్యద్ పీర్ హాజీ అలీ షా బుఖారీ
    2. నిజాముద్దీన్ ఔలియా
    3. హజ్రత్ ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ
    4. అల్లావుద్దీన్ సబీర్ కలియారి
28. **''హెమిస్ ఫెస్టివల్'' అనేది గురు పద్మ సంభవ జన్మదినానికి ప్రతీకగా సంవత్సరానికి రెండుసార్లు జరిగే ఉత్సవం. ఈ పండుగ ఎక్కడ జరుగుతుంది?**
    1. లడఖ్ 2. ఒడిశా
    3. కర్ణాటక 4. తమిళనాడు
29. **మానవ అభివృద్ధి సూచిక (HDI) అనేది మానవ అభివృద్ధి ముఖ్యమైన పరిస్థితులను కొలిచే మిశ్రమ గణాంకం. కింది వాటిలో ఏది HDIలో భాగం కాదు?**
    1. సుదీర్ఘమైన, ఆరోగ్యకరమైన జీవితం
    2. సమాజానికి, పర్యావరణానికి తోడ్పాటు
    3. పరిజ్ఞానం కలిగి ఉండటం
    4. మంచి జీవన ప్రమాణం
30. **భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)కి నాయకత్వం వహించిన, చంద్రయాన–2ని విజయవంతంగా ప్రయోగించిన తర్వాత జాతిని ఉద్దేశించి ప్రసంగించిన రాకెట్ మ్యాన్ పేరు?**

    1. ఎ.ఎస్.కిరణ్ కుమార్
    2. డా.వి.ఆర్. లలితాంబిక
    3. రీతు కారిదాల్ శ్రీవాత్సవ
    4. కైలాసవడివూ శివన్
31. **కోణార్క్ సూర్యదేవాలయాన్ని ఎవరు నిర్మించారు?**
    1. మొదటి నరసింహదేవ
    2. హర్షవర్ధనుడు
    3. హరిహర రాయలు
    4. చంద్రగుప్త మౌర్యుడు
32. **భాక్రానంగల్ ఆనకట్ట ఎత్తు ఎంత?**
    1. 315 మీటర్లు 2. 126 మీటర్లు
    3. 226 మీటర్లు 4. 205 మీటర్లు
33. **దిగువ పేర్కొన్న వారిలో ఎవరు గతంలో మానవ హక్కుల రంగంలో ఐక్యరాజ్య సమితి బహుమతి గెలుచుకున్నారు?**
    1. ఓప్రా విన్రే
    2. మార్టిన్ లూథర్ కింగ్
    3. అన్నా హజారే 4. విక్టర్ ముకాసా
34. **1562లో జరిగిన మొదటి పానిపట్టు యుద్ధం మొఘల్ సామ్రాజ్యం ఆరంభానికి చిహ్నం. ఈ యుద్ధంలో బాబర్ ఎవరిని ఓడించాడు?**
    1. ఇబ్రహీం లోడీ
    2. కుతుబుద్దీన్ ఐబక్
    3. చెంఘిజ్‌ఖాన్
    4. మహారాణా ప్రతాప్
35. **ఇండియాలో తన సరిహద్దులను ఇతర తొమ్మిది పొరుగు రాష్ట్రాలతో పంచుకొనే రాష్ట్రం ఏది?**
    1. మధ్యప్రదేశ్ 2. ఛత్తీస్‌గఢ్
    3. బీహార్ 4. ఉత్తరప్రదేశ్
36. **కవితా సంకలనమైన గీతాంజలి ఎప్పుడు ప్రచురించబడింది?**
    1. 1909 2. 1910
    3. 1913 4. 1912
37. **1999లో పాకిస్థాన్‌తో కార్గిల్ యుద్ధం సమయంలో దేశ ప్రధాన మంత్రి ఎవరు?**
    1. అటల్ బిహారీ వాజ్‌పేయి
    2. దేవెగౌడ
    3. డా.మన్మోహన్ సింగ్
    4. పి.వి. నరసింహారావు
38. **భారతదేశంలోని తీర రాష్ట్రాల సంఖ్య?**
    1. 9 2. 11 3. 10 4. 8
39. **భారతదేశంలో హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభించబడింది?**
    1. 1950 ప్రారంభంలో
    2. 1960 ప్రారంభంలో
    3. 1980 మధ్యలో
    4. 1970 మధ్యలో
40. **ఒలింపిక్ నినాదం 'సిటియస్, ఆల్టియస్, ఫోర్టియస్' అర్థం ఏమిటి?**
    1. రన్నర్, క్లైంబర్, బిల్డర్
    2. ఐకమత్యమే మహాబలం
    3. నీరు, గాలి, భూమి
    4. స్విఫ్టర్, హయ్యర్, స్ట్రాంగర్

సమాధానాలు

1. 2.	2. 4	3. 1	4.2
5. 4	6. 2	7. 4	8.3
9. 2	10.1	11.4	12.2
13.3	14.4	15.4	16.1
17.4	18. 2	19.3	20.4
21.2	22.3	23.3	24.3
25.3	26.2	27.3	28.1
29.2	30.4	31.1	32.3
33.2	34.1	35.4	36.1
37.1	38.1	39.2	40.4

జీబీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో..